
## ఎల్బీనగర్ మహిళా విభాగం అధ్యక్షురాలుగా తోగుట లీల



**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఎల్బీనగర్ నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలుగా తోగుట లీల నియామకం అయ్యారు. శుక్రవారం ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా.కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాదర్గుల్ అధ్యక్షుడిగా రామోజీ నరేష్ చారి



**విశ్వంభర, మీర్ పేట్ :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ నాదర్గుల్ అధ్యక్షుడిగా రామోజీ నరేష్ చారి నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా .కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.

## నాదర్గుల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా అంకంగారి శశి పాల్ గౌడ్



**విశ్వంభర, మీర్ పెట్ :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ నాదర్గుల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ గా అంకంగారి శశి పాల్ గౌడ్ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా .కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.

## నాదర్గుల్ యూత్ సెక్రటరీగా బంగారి మహేందర్



**విశ్వంభర, మీర్ పెట్ :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ నాదర్గుల్ యూత్ సెక్రటరీ గా బంగారి మహేందర్ నియామకమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా .కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.

## నాదర్గుల్ యూత్ అధ్యక్షుడిగా కొండా విజయ్ కుమార్ యాదవ్



**విశ్వంభర, మీర్ పెట్ :** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ నాదర్గుల్ యూత్ అధ్యక్షుడిగా కొండా విజయ్ కుమార్ యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు చైతన్యపురి లోని రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా .కాచం సత్యనారాయణ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ చేతుల మీదుగా విడియాల మధుసూదన్ రావుకు ప్రశంస పత్రాన్ని అందజేశారు



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన బంధుగుల అనిల్ కుమార్ శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా మహేశ్వన్ నియోజకవర్గం నాదర్గుల్ గ్రామం వైస్ ప్రెసిడెంట్ గా టి. పెంటయ్య యాదవ్ నియామకం అయ్యారు. శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా మహేశ్వన్ నియోజకవర్గం నాదర్గుల్ వైస్ ప్రెసిడెంట్ గా మందముల శివలింగం నియామకం అయ్యారు. శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం సత్యనారాయణ నియామక పత్రాన్ని అందజేశారు.



తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం చైర్మన్ డా. కాచం స త్య నా రా య ణ మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కోవ లింగంయాదవ్ కు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

# మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి

- నిబంధనలకు విరుద్ధమైన స్థలాలపై ముందుగానే నోటీసులు ఇవ్వాలి
- అధికారులు – పోలీసులు సమన్వయంతో పని చేయాలి
- అనవసరంగా దళిత సంఘాల నాయకులపై కేసులు నమోదు చేయడం సరికాదు
- సామాజిక న్యాయ సంకల్పానికి అనుగుణంగా ముందుకు సాగుతున్న ప్రభుత్వం
- అంబేద్కర్ – పూలే – జగజీవన్ రామ్ ఆశయాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి మార్గదర్శకం : సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**విశ్వంభర, హైదరాబాద్** : మహాత్మా జ్యోతిబా పూలే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబూ జగజీవన్ రామ్ వంటి మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఎదురవుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.మహనీయుల విగ్రహాలు కేవలం శిల్పాలు కావని, అవి సామాజిక చైతన్యానికి, స్వాభిమానానికి, రాజ్యాంగ విలువలకు ప్రతీకలని పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం దళితులు, గిరిజనులు, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి అత్యంత కట్టుబడి పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.సమాజంలోని అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్, మేడ్చల్మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఎదురవుతున్న ఇబ్బందులపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం మధ్యాహ్నం మంత్రి అధ్యక్షతన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో దళిత సంఘాల ప్రతినిధులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ఎదురవుతున్న స్థల సమస్యలు, అనుమతుల జాప్యం, స్థానిక స్థాయిలో తలెత్తుతున్న అభ్యంతరాలు, పోలీసు అనుమతులు, రెవెన్యూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... మహనీయుల ఆశయాలను గ్రామస్థాయి నుంచి యువతలోకి తీసుకెళ్లే ప్రక్రియలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.రాహుల్ గాంధీ చేపట్టిన "భారత్ జోడో యాత్ర" దేశంలో సామాజిక ఐక్యత, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం లక్ష్యాలతో సాగిందని మంత్రి పేర్కొన్నారు. ఆ యాత్రలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, బాబూ జగజీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లే స్ఫూర్తి ప్రతిబింబించిందన్నారు.సమానత్వం, సోదరభావం, హక్కుల పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల మూలాధారమని చెప్పారు.

విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఎలాంటి అనవసర జాప్యం జరగకుండా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను చట్టబద్ధంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని సూచించారు. నియమ నిబంధనలకు అనుగుణంగా లేని స్థలాల విషయంలో ముందుగానే సంబంధిత సంఘాలకు స్పష్టమైన నోటీసులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. చివరి నిమిషంలో అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, దళిత సంఘాలతో చర్చించి ముందస్తు పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనవసరంగా దళిత సంఘాల నాయకులపై కేసులు నమోదు చేయడం సరికాదని మంత్రి స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపైనే ప్రధాన దృష్టి పెట్టాలని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల మనోభావాలను గౌరవించాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా వివాదాస్పద పరిస్థితులు నెలకొంటే వెంటనే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని చెప్పారు.ప్రభుత్వం రాజ్యాంగ విలువలకు కట్టుబడి పనిచేస్తోందని, మహనీయుల ఆశయాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చూపిన రాజ్యాంగ మార్గం, మహాత్మా పూలే సూచించిన సామాజిక సమానత్వ భావన, బాబూ జగజీవన్ రామ్ అందించిన ప్రజాస్వామ్య స్ఫూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (వెల్ఫేర్) సభ్యసాచి ఘోష్, మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనోజ్ చౌదరి, ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్, హైదరాబాద్ డీసీపీII కాజల్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి, ఏసీఎల్బీ జి. జితేందర్ రెడ్డి, ఎస్సీడీడీ వీసీ & ఎండీ (ఎఫ్ఏసీ) హనుమంత్ నాయక్, ఎస్సీడీడీ డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, రామారావు, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ సంతోష్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహతో, ఎల్బీనగర్ సీపీ శ్రీనివాస్ యాదవ్, సైబరాబాద్ ఎస్బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, ఓఎస్డీ వై .జే. విజయ్ కుమార్ తదితర అధికారులతో పాటు ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి సుదర్శన్ బాబు, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాం ప్రసాద్, కళానిధి మాస్టర్ జీ, నల్ల సూర్యప్రకాశ్, సొసైటీ ఫర్ సోషల్ జస్టిస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జీటీ శేఖర్, ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎస్. నాను, జి.బి. శ్యామ్ రావు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ & బాబూ జగజీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వీకర్ సెక్షన్ అసోసియేషన్ (ఆదర్శ్నగర్) తాలూకా అనిల్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కుర్మల్గూడ నాయకులు సంగం మహేష్, కుర్మ మహేందర్, రాపాక అశోక్ తదితర దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## రూ.1500 కోట్ల భూమి కబ్జాకు వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా యత్నం: డీసీపీ



విశ్వంభర, హైదరాబాద్ : నకిలీ పత్రాలతో గండిపేటలో రూ.1500 కోట్ల విలువైన భూమి కబ్జాకు వైకాపా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సహా కొందరు యత్నించారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. గండిపేట తహసీల్దార్ ఫిర్యాదుతో ఈ విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. డీసీపీ మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. ''గండిపేట సర్వే నంబర్ 18లో భూమి కబ్జాకు నకిలీ జీవోలు సృష్టించినట్లు గుర్తించాం. నకిలీ పత్రాలు తయారు చేసిన నిమ్మల రాజేశ్ గౌడ్, వేణుగోపాల్, సాయికిరణ్‌లను అరెస్ట్ చేశాం. ఈ కేసులో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, బొల్లా రమేశ్ పరారీలో ఉన్నారు. ప్రభుత్వం భూమి క్రమబద్ధీకరించిందంటూ ఫేక్ జీవోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తహసీల్దార్ ఫిర్యాదుతో విచారణ చేపట్టాం. చట్టబద్ధ హక్కులు లేకుండానే భూమి అమ్మకానికి కుట్ర చేశారు.

ఎకరా రూ.3.5 కోట్లకు విక్రయించేందుకు ఒప్పందాలు చేసుకున్నారు. కోర్టు ఆదేశాలతో నిందితుల ఇళ్లలో సోదాలు చేశాం. బ్యాంక్ పాసు పుస్తకాలు, మొబైళ్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నాం. ఈ అక్రమ భూ డీల్‌లో రూ.4కోట్లు చేతులు మారినట్లు గుర్తించాం. బొల్లా బ్రహ్మనాయుడి ఖాతా నుంచి రెండు విడతల్లో డబ్బు బదిలీ జరిగింది. ఆయన ఖాతా నుంచి రూ.1.25 కోట్లు ట్రాన్స్‌ఫర్ అయినట్లు గుర్తించాం. బొల్లా బ్రహ్మనాయుడిపై నార్సింగి పీఎస్‌లో కేసు నమోదు చేశాం'' అని డీసీపీ తెలిపారు.



## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కాచం సత్యనారాయణకు ఘన సన్మానం

**విశ్వంభర, ఎల్బీనగర్ :** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా నియామకం అయినా కాచం సత్యనారాయణ గుప్తాను పుష్ప గుచ్ఛం అందజేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ గంట సుదర్శన్ మాదిగ, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం మలక్పేట జనరల్ సెక్రటరీ చిట్టి పాక అశోక్, ఉద్యమకారుడు కొమ్ము రాజశేఖర్ మాదిగ.

## టెట్ రివ్యూ పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు

**విశ్వంభర, ఢిల్లీ:** విద్యాహక్కు చట్టం అమల్లోకి రాకముందు నియమితులై అయిదేళ్లకుపైగా సర్వీస్ ఉన్న టీచర్లు ఉద్యోగంలో కొనసాగాలంటే రెండేళ్లలోపు తప్పనిసరిగా టెట్‌పాస్ కావాలని సుప్రీంకోర్టు 2025 సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివిధ ఉపాధ్యాయసంఘాలు దాఖలుచేసిన రివ్యూ పిటిషన్లను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది. అయితే ఇన్‌సర్వీస్ టీచర్లు టెట్‌పాస్ కావడానికి ఇదివరకు ఇచ్చిన రెండేళ్ల గడువును 3ఏళ్లకు పెంచుతూ వెసులుబాటు కల్పించింది. అంటే ఇన్‌సర్వీస్ టీచర్లు టెట్ పాస్ కావడానికి ఇదివరకు 2027 ఆగస్టు 31వరకు విధించిన గడువును ఇప్పుడు 2028 ఆగస్టు 31కి పొడిగిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఒక్క ఉపశమనం తప్పితే పాతతీర్పు అంతా యథావిధిగా అమల్లో ఉంటుందని జస్టిస్ దీపాంకర్‌దత్త, జస్టిస్ మన్మోహన్‌లతోకూడిన ధర్మాసనం శుక్రవారం ఇచ్చిన తీర్పులో పేర్కొంది. ఐదేళ్లలోపు సర్వీసు ఉన్న టీచర్లు ఉద్యోగంలో కొనసాగాలన్నా, ప్రమోషన్లు కావాలనుకున్నా రెండేళ్లలో టెట్ పాస్‌కావాలని 2025 సెప్టెంబర్ 1న ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా టీచర్లలో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. దాన్ని సవాల్‌చేస్తూ 69 ఉపాధ్యాయ సంఘాలు గత ఏడాది అక్టోబర్ 12న దాఖలుచేసిన రివ్యూపిటిషన్లపై మే 13న విచారణ జరిపి తీర్పు రిజర్వ్ చేసిన ధర్మాసనం.. ఇప్పుడు వాటన్నింటినీ తోసిపుచ్చుతున్నట్లు వెల్లడించింది. రాష్ట్ర ప్రభుత్వాలు, సంబంధిత అధికారులు టెట్‌ను కనీసం ప్రతి రెండేళ్లకోసారి తప్పనిసరిగా నిర్వహించాలని పేర్కొంది.

## బండి భగీరథ్‌కు ముగిసిన 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ

**విశ్వంభర, హైదరాబాద్ :** పోక్సో కేసులో నిందితుడు బండి భగీరథ్‌కు 3 రోజుల పోలీసు కస్టడీ విచారణ ముగిసింది. శనివారంతో 3 రోజుల పోలీస్ కస్టడీ గడువు ముగియడంతో విచారణ తర్వాత మల్కాజిగిరి కోర్టులో హాజరు పర్చారు. అనంతరం కోర్టు ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించనున్నారు. ప్రధానంగా బాధితురాలితో ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో చాటింగ్‌లకు సంబంధించి కొన్ని ఆధారాలను పోలీసులు ఇప్పటికే సేకరించారు. వాటి ఆధారంగానే భగీరథ్‌ను ప్రశ్నించినట్టు తెలుస్తోంది.

## 'క్యూర్' పరిధిలో ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు

**విశ్వంభర, హైదరాబాద్:** 'క్యూర్' పరిధిలో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దిగువ, మధ్య తరగతి కోసం లక్ష ఫ్లాట్లు నిర్మించనుండగా.. పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి హౌసింగ్ బోర్డుకు అనుమతి ఇచ్చారు. ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ.5 లక్షల సబ్సిడీ ఇవ్వనున్నారు. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనున్నారు.

## సిద్ధరామయ్య రాజీనామా ఆమోదించిన గవర్నర్



**విశ్వంభర, ఢిల్లీ:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామాకు గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ ఆమోదం తెలిపారు. సీఎం పదవికి సిద్ధరామయ్య నిన్న రాజీనామా చేసిన విషయం తెలిసిందే. గవర్నర్ మధ్యప్రదేశ్‌లో ఉండటంతో లోక్‌భవన్‌కు వెళ్లిన సిద్ధరామయ్య.. గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి ప్రభుశంకర్‌కు రాజీనామాపత్రం సమర్పించారు. అర్ధరాత్రి మధ్యప్రదేశ్ నుంచి తిరిగి బెంగళూరు చేరుకున్న గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ శుక్రవారం ఉదయం సిద్ధరామయ్య రాజీనామాను ఆమోదించారు. తదుపరి సీఎం ఎంపిక వరకు ఆపద్ధర్మ సీఎంగా ఆయనే కొనసాగనున్నారు.కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన సిద్ధరామయ్య పలువురు సీనియర్ నేతలతో కలిసి గురువారం సాయంత్రం దిల్లీ వెళ్లారు. దిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అగ్రనాయకులతో భేటీ కానున్నారు. కర్ణాటకలో తదుపరి ముఖ్యమంత్రి ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై సుప్రీంలో విచారణ



**విశ్వంభర, ఢిల్లీ :** తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై అమీర్ అలీఖాన్, అజారుద్దీన్ దాఖలు చేసిన ఇంటర్‌లోకేటరీ అప్లికేషన్లపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. కేసు విచారణ జులై 22న చేపట్టనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని ధర్మాసనం తెలిపింది. గత విచారణలో కోర్టుకు తప్పుడు సమాచారం ఇచ్చారని అజారుద్దీన్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. గతంలో గవర్నర్ తనపేరు సూచించి.. తర్వాత నిర్ణయం మార్చుకున్నారని అమీర్ ఖాన్ తెలిపారు. మంత్రివర్గ నిర్ణయం ప్రకారం జరిగిన దానికి గవర్నర్ ఏం చేస్తారని ఈ సందర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. ఇరువురి అప్లికేషన్లను ప్రధాన కేసుతోనే విచారిస్తామని ధర్మాసనం తెలిపింది. రెండు అప్లికేషన్లపై ప్రతివాదులకు నోటీసులు జారీసిన సుప్రీంకోర్టు.. తదుపరి విచారణ జులై 22కి వాయిదా వేసింది.

## కుమురం భీమ్ త్యాగం దేశానికి స్ఫూర్తి

**- గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా**



**విశ్వంభర, ఆసిఫాబాద్ :** కొమురం భీం త్యాగం దేశానికి స్ఫూర్తి అని, ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. శుక్రవారం ఆసిఫాబాద్ మండలంలోని రౌట సంకెపల్లి గ్రామంలో నిర్వహించిన కుమురం భీమ్ జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం 2026 కార్యక్రమంలో మాజీ రాష్ట్ర గవర్నర్ బండారి దత్తాత్రేయ, ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, జిల్లా కలెక్టర్ హరిత, జిల్లా ఎస్పీ నితిక పంత్ ఇతర జిల్లా అధికారులతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రౌట సంకెపల్లి కేవలం ఒక గ్రామం మాత్రమే కాదని, ఆదివాసీ సమాజ వీరత్వం, త్యాగం, ఆత్మగౌరవం.,సంస్కృతికి ప్రతీకగా నిలిచే పవిత్ర స్థలమని చెప్పారు. భీమ్ తన హక్కులు, ఆత్మగౌరవం కోసం గొప్ప సైన్యం లేకపోయినా ధైర్యసాహసాలతో పోరాడారని, ఆయన త్యాగం దేశ ఆత్మగౌరవానికి చిరస్మరణీయంగా నిలిచిందన్నారు. ఆదివాసీ మహానేతల ఆలోచనలు, ఆదర్శాలను యువతకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని గవర్నర్ పేర్కొన్నారు. గ్రామోత్సవం ద్వారా గ్రామీణ అభివృద్ధి, సంప్రదాయ విద్య, ఆరోగ్యం, సామాజిక చైతన్యానికి ప్రాధాన్యం కల్పించడం అభినందనీయమన్నారు. మహిళల సాధికారత లేకుండా సమాజం అభివృద్ధి సాధ్యం కాదని గవర్నర్ స్పష్టం చేశారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించి, విద్య, గౌరవం, స్వావలంబన దిశగా ముందుకు తీసుకెళ్లాలని కోరారు..ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరేలా కృషి చేస్తున్నప్పటికీ, సమాజ భాగస్వామ్యం కూడా అంతే ముఖ్యమని గవర్నర్ పేర్కొన్నారు. రౌటా సంకెపల్లి గ్రామం భవిష్యత్తులో ఆదర్శ ఆదివాసీ అభివృద్ధి, సామాజిక చైతన్యానికి కేంద్రంగా నిలుస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రకృతిని పరిరక్షిస్తూ.. ఆదివాసీ సంస్కృతిని కాపాడుతూ.. సమానాభివృద్ధి కలిగిన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గవర్నర్ గిరిజన కుటుంబాలకు సౌర విద్యుత్తు పలకాలను పంపిణీ చేశారు. అంతకుముందు కొమురం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే భీం కాంస్య విగ్రహం ప్రతిష్టాపన కు శంకుస్థాపన చేశారు.


రిపోర్టర్లు కావలెను

V3 NEWS

ప్రజా "విశ్వంభర"

తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా

ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి x రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108